జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 23 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4

### అనుమతులు లేకుండా పుట్టుకొస్తున్న
# ఆర్ఎంపీ వైద్యశాలలు..
## జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి..




**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలో ఆర్ఎంపీలు విచ్చలవిడిగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఎటువంటి అనుమతి లేకపోయినప్పటికీ వైద్యశాలలు ఏర్పాటు చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్ఎంపీలు వైద్యం అందించడానికి అనుమతి లేకపోయినా ఇష్టానుసారంగా అమాయక ప్రజలపై వైద్యం అందిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న ఆర్ఎంపీ క్లినికల్ ను రద్దు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో క్లినికల్ వైద్యశాలకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని, డ్రగ్స్ మందులు మెడికల్ షాప్ కి ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని జిల్లా అధికారులు తెలిపారు. తెలిసి తెలియని వైద్యం చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలు ఆడుకుంటున్న ఆర్ఎంపి డాక్టర్ గతంలో అన్నారుగూడెం ప్రాంతంలో ఇంజక్షన్ వికటించడంతో అమాయక ప్రజల ప్రాణాలు పోవటం జరిగింది. పర్మిషన్ లేకుండా రూములు బెడ్స్ ఇంజక్షన్ టాబ్లెట్లు ఉపయోగిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లపై తక్షణమే జిల్లా అధికారులు చర్య తీసుకోవాల్సిందిగా తల్లాడ మండలం ప్రజలు కోరుకుంటున్నారు.

మిగతా 2 లో..

# పల్లె బడులకు ఉపాధ్యాయులు డుమ్మా
## పేద విద్యార్థులకు అందని ద్రాక్షాల విద్య
## స్కూళ్లపై పత్తాలేని అధికారుల పర్యావేక్షణ




తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి :
తిరుమలయపాలెం మండలంలో ప్రాథమిక, ప్రాథమికొన్నాత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాలలకు డుమ్మాకొడుతన్న వైనం తిరుమలాయపాలెం మండలం పడమటి తండా గ్రామం తో పాటు మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో చోటుచేసుకుంటుంది. గ్రామీన పల్లె ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద ప్రజలు డబ్బులు పెట్టి ప్రైవేటు పాఠశాలల్లో చదివించే స్థోమత

మిగతా 2 లో..

# సైబర్ నేరాలపై అవగాహన




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శనివారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ ఆధ్వర్యం లో సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, షి టీం కానిస్టేబుల్ యి. కిరణ్ కుమార్ ,మరియు సి సి ఎస్ కానిస్టేబుల్ డి .నరసింహరావ్ సైబర్ నేరాలపై , మహిళల పై జరిగే నేరాలపై మామిళ్ల గూడెం ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై జరిగే మోసాలు, మానవ అక్రమరవాణా మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిగతా 2 లో..

### నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి
# పోటీలు విజయవంతం
## చెడు వ్యసనాలను వీడి క్రీడలకు సమయం కేటాయించాలి – క్రీడల అధికారి టి.సునీల్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్థాయి పోటీలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన, క్రీడల అధికారి టి సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆటల పట్ల ఆసక్తి చూపాలని సోషల్ మీడియా మొబైల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలుగా మారి యువత నిర్వీర్యం అవుతుందని మైదానం లో ఆటలు ఆడటం వలన శారీరక మరియు మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లకు కి బహుమతులు అందించారు. నెహ్రూ యువ కేంద్ర

మిగతా 2 లో..



# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు విజయవంతం

అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్‌లి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 4 బ్లాక్ లలో విజేతలుగా నిలిచిన జట్లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని వారి మధ్య పోటీలు జరుగుతాయని తెలియచేశారు. బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్‌లి మాట్లాడుతూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటలను ప్రోత్సహిస్తున్న నెహ్రూ యువ కేంద్ర వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. యూత్ క్లబ్ లను మరింత ప్రోత్సహించాలని ప్రతీ గ్రామంలో యూత్ క్లబ్ ల ఆధ్వర్యంలో మరింత సేవలు కొనసాగించాలని స్వచ్ఛందంగా యువత ముందుకొచ్చి యూత్ క్లబ్ లను స్థాపించాలని కోరారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న యూత్ క్లబ్ లకు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలోలి కోచ్ అక్బర్ అలీ, పిడీ యూనిస్, యువజన సంఘాల సమితి అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, సభ్యులు లింగనబొయిన సతీష్, పువ్వాడ నగర్ జాగృత్ యూత్ అధ్యక్షులు షారూక్, నెమలికొండ వంశీ, ఉష తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బడులకు ఉపాధ్యాయులు డుమ్మా

లేక పేద తల్లి తండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారు అట్టి పేద పిల్లల కొరకు ప్రభుత్వం భారీ ఎత్తున పంతుల్లకు జీతాలు ఇస్తూ పాఠాలు బోదించమంటే వారు ప్రభుత్వ ఆదేశాలను భే ఖాతరు చేసి మాకు ఈరోజు పని ఉందని ఆరోగ్యం బాగా లేదని బడులకు సెలవులు పెడుతూ పెద పిల్లల నోట్లో మన్నుకొడుతున్నారు. వీరికి సంవత్సరం లో దసరా పండుగ సెలవులని, సంక్రాతి పండుగ సెలవులని ఇంకా ఐచ్చిక సెలవులని ప్రభుత్వం ఇస్తూనే ఉంది కానీ అవి సరిపోవు అని మాకు అడ్డు ఎవరని వారి వృత్తికే చెడ్డ పేరు తెస్తున్నారు. పిల్లల తల్లి , తండ్రులు మాకు ఎలాగో చదువు లేదు మా పిల్లలైనా బాగా చదువు కొని మంచి ప్రయోజకులు అవుతారని పిల్లల తల్లి తండ్రులు అనుకుంటే పంతుళ్ళు మాత్రం వారికి అన్యాయం చేస్తున్నారని పిల్లల తల్లి తండ్రులు ఆవేదనకు గురి అవుతున్నారు. అట్టి టీచర్లు సమయానికి రాక పిల్లలకు సరైన విద్యను. అందించక పిల్లలు నిరక్షరాస్యులుగా అవుతున్నారు, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద పిల్లలకు ఎంతో మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో కొత్తగా ఉపాధ్యాయులను నియమించడం జరిగింది, అందులో భాగంగా ప్రాథమిక, ప్రాధమికొన్నత పాఠశాలలకు టీచర్లను నియమించడం జరిగింది కానీ ఇక్కడ సమస్య ఏంటంటే పాఠశాలకు సరైన సమయానికి టీచర్లు రాకపోవడం , అదే కాకుండా కొన్నిసార్లు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నచోట ఒక్కరు మాత్రమే రావడం, జరుగుతుంది అలా జరగటం వలన గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు ప్రజలు పిల్లల తల్లిదండ్రు టీచర్లే సరిగా స్కూల్ కి రాకపోతే మా పిల్లలకు చదువు ఏమి వస్తుంది, అని ఆవేదనకు గురివుతున్నారు. గ్రామపంచాయతీలల్లోని ప్రాథమిక, ప్రాధమికొన్నత పాఠశాలల్లోకి అటెండ్ కాని టీచర్ల పై చర్యలు తీసుకోవాలని , పిల్లల తల్లి తండ్రులు కోరు కుంటున్నారు ఇందులో ఆశ్చర్యం ఏంటంటే స్వయానా రాష్ట్ర రెవిన్యూ , గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం లో ఇలా జరుగుతున్నందుకు వారు కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిల్లల తల్లి, తండ్రులు కోరుకుంటున్నారు. అలాగే సంబంధిత అధికారులు జిల్లా విద్యాధికారి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తక్షణమే అట్టివారిపై తగు చర్యలు తీసుకోవాలని, మండలంలో విద్యా రంగాన్ని గాడిలో పెట్టాలని తల్లి, తండ్రులు కోరుచున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

దీనిలో భాగంగా క్రిప్టో,బిట్‌కాయిన్ మోసాలు,పిరమిడ్,ఎం ఎల్ ఎం మోసాలు,జంప్డ్ డిపాజిట్ మోసాలు, అప్రమత్తత సూచనలు,ఈ విధంగా తెలియజేశారు. మీకు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే క్రిప్టో పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించవద్దు. ఎటువంటి న్యాయమైన పెట్టుబడి ఖచ్చితమైన అధిక లాభాల హామీ ఇవ్వదు. నకిలీ ఎక్స్చేంజ్లు అండ్ వాలెట్లు, మోసపూరిత ప్లాట్ఫారమ్లు డిపాజిట్ తీసుకున్న తర్వాత మాయమవుతాయి. పిరమిడ్ స్కీమ్లు, కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి మోసగాళ్లు కమిషన్లు ఆఫర్ చేస్తారు. ఏదైనా సంస్థ మీ ప్రైవేట్ కీ లేదా వాలెట్ వివరాలను అడిగితే, అది మోసం. ముందు జాగ్రత్తలు గా నిజమైన సంస్థలను నిర్ధారించండి, నమ్మదగిన మరియు పేరు ఉన్న క్రిప్టో ఎక్స్చేంజ్లలో మాత్రమే ట్రేడ్ చేయాలని గుర్తుంచుకోండి. 2%ఖీూ% (టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్) %ఉ% హార్డ్వేర్ వాలెట్లను ఉపయోగించండి.అప్రమత్తంగా ఉండండి అని, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, కొరియర్ మోసాలు, ఉద్యోగ మోసాలు, 1930,ఎన్ సి ఆర్ పి పోర్టల్ మరియు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత. గురించి తెలియజేసారు, ఎవరైన సైబర్ క్రైమ్ భారీ పడితే 1930 కాల్ లేదా %ఒఒ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% ద్వారా ఫిర్యాదు చేయండి అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ , కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష

**కళాశాల ప్రిన్సిపల్ మల్లెల బాలస్వామి**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి మరియు ఆరు,ఏడు, ఎనిమిదవ తొమ్మిది తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు జరుగుతుందని ఉదయం పది గంటల వరకు రఘునాథపాలెం ఇల్లందు రోడ్ నందు కేసీఆర్ కాలనీకి ఎదురుగా ఉన్న గాయత్రీ బిల్డింగ్ లో ఉన్న గిరిజన ప్రతిభా పాఠశాలలో జరుగుతుందని సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తల్లిదండ్రులకు, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

# మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి చొరవతో తీరనున్న రైతుల కష్టాలు

## నరసింహులగూడెంఎత్తిపోతలపథకానికి మహర్ధశ

**కూసుమంచి పిబ్రవరి22 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 లో పంటను సాగు చేస్తున్న రైతుల కష్టాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిచొరవతోతీరనున్నాయి.మండలంలోని కిష్టాపురం, తురకగూడెం, కూసుమంచి గ్రామాల్లో పలు రకాల పంటలను సాగు చేస్తున్న రైతులు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమ స్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తక్షణమే నీటి పారుదల శాఖ ఇంచార్జ్ డిఈ బాణాల రమేష్ రెడ్డితో మాట్లాడి త్వరితగతిన రైతులకు నీరు అందించేలా కృషి చేయాలని సూచించారు.దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం లోగా విద్యుత్ సమస్యను పరిష్కరించి సాగు నీరు అందించాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు భారీ వెంకటేశ్వర్లు, నెల్లూరి శ్రీనివాస్, ఆదేపు గురప్ప,భారీ వీరాస్వామి, ఆదేపు ఉపేందర్, భారీ శేఖర్,ఆదేపు వినోద్,భారీ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో ఆందోళనలో మిర్చి రైతులు.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

చేతికొచ్చిన మిర్చి పంటను కల్లల్లో ఆరబోసిన రైతులకు శనివారం కురిసిన అకాల వర్షం కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.ఆరుగాలం శ్రమించి వ్యవసాయం చేస్తున్న అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా కురుస్తున్న వర్షాల నుచి చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు తీవ్రంగా కష్టపడుతున్నారు. పంటను ఎండబెట్టేందుకు కల్లాల్లో ఆరబోసిన మిర్చి తడవకుండా కాపాడుకునేందులు రైతులు మండల కేంద్రంలోని దుకాణాల్లో టార్పలిన్ పట్టాలను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేశారు.ముందుగానే ప్లాస్టిక్ పట్టాలను సిద్ధం చేసుకున్న రైతులు పంట తడవ కుండా కల్లల్లో మిర్చి పై పట్టాలను కప్పిఉంచారు.మిర్చి ధరలు నేల చూపులు చూస్తున్న సమయంలో వ్యాపారులు అకాల వర్షాలను సాకుగా చూపించి మరింత తక్కువ ధరకు మిర్చి పంటను కొనుగోలు చేస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారు.



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.



# ఏఐసిఎస్ క్రికెట్ కి ఏంపికైన తిలక్ కిషోర్.

- జిల్లా నుంచి ఎంపికైన మొదటి వ్యక్తి.
-రాష్ట్రం తరపున ఢిల్లీలో ఆడనున్న తిలక్.





**కారేపల్లి, ఫిబ్రవరి22, ప్రజా జ్యోతి:** ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీంకు ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం సూర్య తండ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ ఎంపికయ్యారు. ఇటీవల కాలంలో ఉద్యోగుల సంఘం క్రికెట్లో తిలక్ కిషోర్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలలో తనదైన శైలిలో నిరంతరం జట్టుకి అండగా నిలిచి గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ సంఘం ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీంకు శనివారం ఎంపిక చేశారు. కాగా ఖమ్మం జిల్లా నుంచి ఏఐసిఎస్ టీంకు ఎంపికైన మొట్టమొదటి వ్యక్తిగా తిలక్ కిషోర్ చరిత్ర సృష్టించారు. మార్చి 14 నుండి 26 వరకు ఢిల్లీలో జరగబోయే పోటీలలో తిలక్ కిషోర్ పాల్గొననున్నారు. తిలక్ కిషోర్ ఉద్యోగ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, తమ సంఘానికి బాధ్యుడిగా వ్యవహరిస్తూ సహ ఉద్యోగులకు అండగా నిలిచేవాడు. దీంతోపాటుగా క్రీడలలో సైతం ఉన్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల సహచర ఉద్యోగస్తులు, ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తిలక్ కిషోర్ మాట్లాడుతూ జాతీయస్థాయి ఎంపీక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి, ఎంపిక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దుగ్గిదేవర యుధిష్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సిఎం కేసీఆర్..



**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు దుగ్గిదేవర యుధిష్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం యుధిష్టర్ జన్మదినం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రిని ఆయన శుక్రవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి సత్కరించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యకు ప్రధాన అనుచరుడు కావటంతో ఆయన మాజీ సీఎంను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. తాత, తండ్రి బాటలో నడుస్తూ ప్రజలకు సేవలు చేయాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. యుధిష్టర్ తండ్రి దుగ్గిదేవర వెంకట్ లాల్ తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉండటంతో పాటు రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన తాత, నాయనమ్మ, తండ్రి వారసత్వాన్ని పురస్కరించుకొని యుధిష్టర్ రాజకీయాల్లోకి రావాలని కేసీఆర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి.

## కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.

**సత్తుపల్లి ఫిబ్రవరి22 ప్రజా జ్యోతి.**

స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు3 సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు, యాజమాన్యం కల్పించలేదని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుండి సుమారు 13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.సత్తుపల్లిలో సింగరేణి మొదలై 20 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభించకపోవడం వల్ల సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలియజేశారు.పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలని , ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , వాకింగ్ ట్రాక్,కాలనీ కార్మిక వాడలలో లైటింగ్,కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్, ఓపెన్ జిమ్,సూపర్ బజార్, కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని,కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు ( జి.ఎం చర్చల ప్రతినిధి ) గౌస్ ( బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ) , తీగల క్రాంతి కుమార్ ( బ్రాంచ్ సెక్రటరీ ) సీతారామరాజు ( బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ )రామారావు ( ఫిట్ సెక్రెటరీ,జె.వి.ఆర్ ఓసి ) బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి )జె.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్,ఐ వి రెడ్డి చాంద్,రఫీ,రామచందర్, యాకూబ్,మోహన్, మురళి ,నాగేందర్ ,శ్రీధర్, బాలకృష్ణ ,రాము,ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రేగళ్ల శ్రీనివాసరావు



**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్ ):** సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా వైరాలో జరిగిన సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగళ్ల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా లంబాడీల ఆరాధ్యదైవమైన సేవాలాల్ జయంతి వేడుకల నేపథ్యంలో ఆయనకు ప్రత్యేక తలపాగా ధరించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం వారితో కలిసి ఆయన వారి సాంప్రదాయ ప్రకారం నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టా కృష్ణమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.



**సత్తుపల్లి ఫిబ్రవరి22 ప్రజా జ్యోతి.** పట్టణంలోని ఆశ స్వచ్ఛంద సంస్థ అధినేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి తండ్రి,స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ మట్టా కృష్ణమూర్తి14 వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి మామగారి సమాధి వద్దకు వెళ్లి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పేదలకు ఉచితంగా వైద్యం అందించిన ఘనత ఆయనదేనని, చుట్టు ప్రక్కల గ్రామాలకు మట్టా కుటుంబం అంటే ఆదర్శంగా ఉన్నదని, ఆయనతోనే సాధ్యమైందని, దానినే మేము కూడా అదే బాటలో నడిపిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఉన్నామంటూ ఆయన గురించి కొనియాడారు. ఆనాటి నుండే ఈ కుటుంబానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అన్నారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయానికి బీరువా వితరణ

**కారేపల్లి, ఫిబ్రవరి22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయానికి కారేపల్లి గ్రామానికి చెందిన చిరునోముల రామారావు, హైమావతి దంపతులు శనివారం బీరువాను వితరణగా అందజేశారు. ఆలయంలో అమ్మవారి చీరలు, ఇతర సామాగ్రి భద్రపరిచేందుకు బీరువా అవసరమైన నేపథ్యంలో మనవడు విహాన్ రామ్ జన్మించిన సందర్భంగా 20వేల రూపాయల విలువైన బీరువాను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ పూజారి మల్లికార్జున శర్మ దాతల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి బీరువా వితరణ పట్ల కమిటీ సభ్యులు దాతలకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కాగా ఆలయంలో పోతురాజును ప్రతిష్టించి సంవత్సరం పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తురక నారాయణ, పిల్లి వెంకటేశ్వర్లు, తురక రాంబాబు, పేర్ని వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రావూరి పండరి, సంగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రమణయ్య కుటుంబానికి బియ్యం అందజేత..




**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలం కలకొడిమ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన ఆదూరి రమణయ్య (రఫాయేలు ) కుటుంబానికి బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ రఫాయేలు గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని తను వ్యక్తిత్వంతో, మంచితనంతో గ్రామస్తుల మనసులు చూరగోన్నాడని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. స్థానికంగా సేవచేస్తున్న బిలివర్స్ చర్చి బిషప్. ఆదూరి సాల్మాన్ రాజు మాట్లాడుతూ రఫాయేలు కుటుంబ పరిస్థితులు గమనించి, సహాయం చేసిన హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ కో-ఫౌండర్ ఆదూరి మణి,గ్రామంలో సేవ చేస్తున్న కేరళ పాస్టర్. బిన్ను, హ్యూమన్ రైట్స్ సొసైటీ తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబు పాల్గొన్నారు.

## యోగ గురువుల సర్వసభ్య సమావేశం



**పెనుబల్లి, ఫిబ్రవరి22, ప్రజాజ్యోతి:**
ఖమ్మంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందినటువంటి యోగా గురువులందరూ కూడా శనివారం తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రవి కిషోర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ పురోహిత్, జనరల్ సెక్రెటరీ సత్యా రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి యోగా గురువులైనటువంటి గుమలాపురం సత్యనారాయణని టి వై టి సి సి అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా చింతకింద రామకృష్ణకు, వైస్ ప్రెసిడెంట్ గా చల్లగుళ్ల అప్పారావుకి బాధ్యతలు అప్పగించడం జరిగినది. ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి యోగా ప్రొఫెషనల్ అందరినీ కూడాను ఒక కూటమిగా ఏర్పాటుచేసి యోగ విద్యను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశం, మరియు యోగ అనేది ప్రతి ఒక్కరికి పరిచయం చేయడం టి వై టి సి సి ప్రధాన ఉద్దేశం.

## ఎమ్మెల్సీగా బాబురావుని గెలిపించండి..



**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):**
వరంగల్లు, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ టిచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నూటికి తొంభై శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నాణ్యమైన ఉచిత విద్య విద్యారంగ సమస్యలపై పోరాడి బడుగు బలహీన వర్గాలకు రావాల్సిన అన్ని రకాల హక్కులను ఆర్థిక విషయాలపై మండలిలో మన వాణిని వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ధర్మ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మేడి బసవయ్య మహారాజ్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ పోరాటం వలనే భారత రాజ్యాంగం ద్వారా మన బీసీ ఎస్సీ ఎస్టీలు చదువుకుని ఉద్యోగాలు ప్రమోషన్లో రిజర్వేషన్లు పొందామని, ఈ అగ్రకుల ఆధిపత్య అభ్యర్థులతో మనకు ఒరిగేదేమీ లేదని పూలే అంబేద్కర్ కాన్షీరాం కలలుగన్న రాజ్యాధికారం కోసం బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలంతా ఏకమై ధర్మ టిచర్స్ యూనిటి మరియు వివిధ అధ్యాపక సంఘాలు బలపరిచిన అణగారిన వర్గాల వ్యక్తి బాబురావు ని అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీల ఉన్నత విద్యావంతులను మేధావులను అంబేద్కర్ పూలే కాన్షీరాం వాదులను ఆయన కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేయండి

### బీసీ ఎమ్మెల్సీని గెలిపించి అగ్రకుల ఉపాధ్యాయ సంఘాలకు ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలి

### ఐదు శాతం ఉన్న రెడ్లు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా గెలుస్తారు

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిసి అభ్యర్థ పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రం లో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని అన్నారు . నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రేస్ క్లబ్ లో బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే- సీటు మనదే మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని , అందులో భాగంగానే ఖమ్మం జిల్లా కేంద్రానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విచ్చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని అన్నారు . నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 27 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓటు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని మిగతా 25 వేల ఓట్లు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఉన్నాయని ఎన్నికలు ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం ఉన్న బీసీలు ఒక్కరే ఉన్నారని దీనితో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100% విజయం సాధించి రారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు . తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పెరుతో రెడ్లకు బి పామ్ లు ఇచ్చాయని , బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని , అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులు అంత ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే వేయాలని పేర్కొన్నారు . అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028 లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందని ఆయన తెలిపారు . ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్టసభలలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 ఎమ్మెల్యేలు ఉన్నారని 17 మంది పార్లమెంట్ సభ్యులలో పదిమంది ఎంపీలు ఉన్నారని , మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన కోరారు . నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ గెలుపు ఇప్పటికే కాయమైందని ఇక మెజార్టీ నే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు . ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టి బీసీల తడాఖాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు . బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయా చిత్రపటమే మారిపోనుందని , బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు . బీసీలు గెలువడం ద్వార బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు . బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు . తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని , ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి , బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాల్నరు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ డాక్టర్ కేవీ కృష్ణారావు , బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పేళ్లూరి విజయ్ కుమార్ , ఖమ్మం జిల్లా సంచారజాతుల సంఘం కన్వీనర్ వల్లె సోమరాజు , బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటేశ్వర చారి , పసుపులేటి నాసరయ్య , బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ , బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం కొత్తగూడెం అధ్యక్షులు అంకిరెడ్డి ప్రసాద్ , బీసీ కులాల ఐక్యవేదిక బాధ్యులు పద్మాచారి నరేందర్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

# ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఏపీ ప్రభుత్వం.

### విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ..

తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తుందని ఆర్ కృష్ణయ్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ

రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలతో పాటు అనేక పాఠశాలలు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను యాజమా న్యాలు మోసం చేస్తున్నాయన్నారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగు తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థుల ప్రాణాలు పోతున్న ముఖ్యమంత్రి, అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లకు వత్తాసు పలుకుతూన్నారని ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు రాకముందే ముందస్తుగా ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేద న్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బ్రాం చ్కి అనుమతి తీసుకొని దానిపేరుతో రెండు మూడు బ్రాంచిలను నిర్వహిస్తున్నారన్నారు. అనుమతి ఒక చోట తరగతుల నిర్వహణ మరొక చోట చేస్తున్న విద్యాసంస్థలపై అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలకు అనుమతి రాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఫీజు లు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్ర భుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనుమతి లేని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

